తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
31 ఆగస్టు 2026
పేజీలు : 08





# భవనం సిద్ధం సేవలు బంద్

## ఆరు నెలలైనా ప్రారంభానికి నోచుకోని పీహెచ్‌సీ

- ప్రజాధనం వెచ్చించినా వినియోగంలోకి రాని భవనం
- తక్షణమే ఆస్పత్రిని ప్రారంభించాలని స్థానికుల డిమాండ్
- వైద్యులు, సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించాలని విజ్ఞప్తి
- ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం తగదని ఆగ్రహం

**యాచారం, ఆగస్టు 30(జనం సాక్షి )**

మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో లక్షలాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా మారింది. భవన నిర్మాణం పూర్తయి, అన్ని సౌకర్యాలు సమకూరి ఆరు నెలలు గడుస్తున్నా నేటికీ ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడం పట్ల స్థానికులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. లక్షలు వెచ్చించి ఆధునిక వసతులతో భవనాన్ని నిర్మించి, దానిని ఉపయోగంలోకి తేకపోవడం వల్ల ప్రజాధనం వృథా అవ్వడమే కాకుండా, ప్రజారోగ్యంతో ఆడుకోవడమేనని గ్రామస్థులు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ప్రారంభోత్సవ ముసుగును తొలగించి, ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురావాలని ఈ ప్రాంత ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

### ఆస్పత్రి నూతన భవనాన్ని వెంటనే ప్రారంభించాలి

**కొండాపురం సుష్మ శ్రీశైలం (8వ వార్డు సభ్యురాలు)**



లక్షల రూపాయల ప్రజాధనంతో సర్వాంగ సుందరంగా నిర్మించిన ఆసుపత్రి భవనానికి ఆరు నెలలుగా తాళాలు వేసి ఉంచడం తీవ్ర అన్యాయం. కేవలం ప్రారంభోత్సవం అనే చిన్న సాకుతో కాలయాపన చేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి ఈ నూతన భవనాన్ని ప్రారంభించడంతో పాటు, ఆసుపత్రికి పూర్తిస్థాయిలో డాక్టర్లను, పారామెడికల్ సిబ్బందిని నియమించాలి.



# తాండూరులో సెప్టెంబర్ 2న బీఆర్ఎస్ సమరభేరి

- కేటీఆర్ పిలుపుతో నిరసనలకు కార్యాచరణ
- పైలెట్ రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత సమీక్ష
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం

**తాండూరు, ఆగస్టు 30 (జనం సాక్షి):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2న తాండూరు నియోజకవర్గవ్యాప్తంగా నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలకు ఆ పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఆదివారం తాండూరులోని తన క్యాంపు కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, అనుబంధ సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశమై కార్యాచరణపై చర్చించారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, మిగితా 2లో



2

# రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి

## కనీసం ఎకరంలో ప్రకృతి సాగు చేపట్టాలి

- రసాయన రహిత ఆహారంతో ఆరోగ్యకర సమాజం
- విద్యతో విలువలు, సంస్కృతిని అనుసంధానించడం అభినందనీయం
- కేంద్రం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోంది

# తెలంగాణలో బీజేపీ జెండా ఎగరాలి

- కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బీజేపీనే ప్రత్యామ్నాయం
- కాంగ్రెస్ పాలనపై కిషన్‌రెడ్డి విమర్శలు
- తెలంగాణ అభివృద్ధికి బీజేపీకి అవకాశం ఇవ్వాలని పిలుపు

2

# రాజ్యాంగం చదివినప్పుడే ప్రజా సమస్యలపై పోరాడగలం

- బోడుప్పల్లో 393వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల
- పాట్నా నిరసనలో పాల్గొన్న ఏడేళ్ల బాలుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి
- ప్రజా సమస్యలపై ప్రతి ఒక్కరు ప్రశ్నించాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య

**బోడుప్పల్, ఆగస్టు 30 (జనంసాక్షి):**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 393వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో బిపిఎస్సి పేపర్ లీక్ ఘటన నేపథ్యంలో పాట్నాలో జరిగిన నిరసన కార్యక్రమంలో 7 సంవత్సరాల కుర్రాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ప్రధాని నరేంద్ర మోడీ మిగితా 2లో

# క్రీడలు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసానికి పునాది

- సెంట్రల్ ట్యాక్స్, కస్టమ్స్, జీఎస్టీ విభాగం సబ్‌ఇన్‌స్పెక్టర్ ప్రవళిక
- విజేతలకు సర్టిఫికెట్లు, సిల్వర్ మెడల్స్ ప్రదానం
- లీడ్ ఇండియా భారతరత్న పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



# రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి



తాండూరు, ఆగస్టు 30 (జనంసాక్షి): భవిష్యత్ తరాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని కేంద్ర గనులు, బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. రైతులు తమకున్న పది ఎకరాల్లో కనీసం ఒక ఎకరంలో ప్రకృతి సాగు ప్రారంభించాలని సూచించారు. తాండూరు మండలం జినుగుర్తి సమీపంలోని ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలోని సందీపని గురుకులంలో నూతనంగా నిర్మించిన భవనాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొలుత ఒక ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేసి దాని ప్రయోజనాలను గుర్తించిన అనంతరం క్రమంగా విస్తరించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతూ రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. ప్రకృతి సాగుతో నేల సారాన్ని కాపాడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. రసాయన రహిత ఆహారం ద్వారా ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రాచీన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలను విద్యతో అనుసంధానం చేస్తూ సందీపని గురుకులాన్ని నిర్వహించడం అభినందనీయమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తిపై అవగాహన కల్పిస్తున్న ఏకలవ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాగయ్యను అభినందించారు. అనంతరం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షించారు. సందీపని గురుకుల విద్యార్థులు ప్రదర్శించిన 'బల భీమ' కార్యక్రమం ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం చదివినప్పుడే ప్రజా సమస్యలపై పోరాడగలం

రాజీనామా చేయాలంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులతో నిరసన తెలిపాడు. వందల మంది పోలీసులు ఉన్న బెదరకుండా ఇటు, మీడియాకు అటు పోలీసులకు ధైర్యంగా సమాధానం చెబుతూ రాజ్యాంగంలోని హక్కులను చట్టాలను సునాయాసంగా చెప్తున్నాడు. ఈ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయంగా మారిందని రాజ్యాంగాన్ని పూర్తిగా చదివినప్పుడే రాజ్యాంగం మన కల్పించిన హక్కులు విధులు తెలుస్తాయని, అప్పుడే మనకు ఎదురయ్యే సమస్యలపై ధైర్యంగా పోరాడడం, ప్రభుత్వాలను ప్రశ్నించే ధైర్యం, వస్తుందని ఆ చిన్న కుర్రాడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని భారత రాజ్యాంగాన్ని చదవాలని నత్తి మైసయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటుకల రవీందర్, రాపోలు వెంకటేష్, గరుగుల యాకయ్య, చిల్ల అంజయ్య, జి కొండయ్య, జడ శ్రీనివాస్, మాలాద్రి , వి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో సెప్టెంబర్ 2న బీఆర్ఎస్ సమరభేరి..

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ ప్రజల గొంతుకగా నిలవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెద్దేముల్ మండలానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా.. రోహిత్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నాయకులు స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సెప్టెంబర్ 2న భారీ నిరసనలతో పార్టీ బలాన్ని చాటేలా కార్యక్రమాలను నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు.

## జానపద దినోత్సవ రాష్ట్ర వేడుకలకు 64 మంది

### నేడు రవీంద్ర భారతిలో ప్రదర్శన..వికారాబాద్ జిల్లా కళాకారులకు అవకాశం

బొంరాస్ పేట, (జనం సాక్షి): తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం రవీంద్ర భారతి వేదికగా నిర్వహించనున్న ప్రపంచ జానపద దినోత్సవం ముగింపు కార్యక్రమానికి వికారాబాద్ జిల్లాకు చెందిన 64 మంది కళాకారులకు అవకాశం లభించిందని టీఆర్జేకెఎస్ నాయకులు కృష్ణయ్య, వెంకటయ్య, వెంకటేష్, శోభారాణి, లలిత, తులసి తెలిపారు. బొంరాస్ పేట మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన చాకలి వెంకటయ్య వీధి నాటక బృందానికి, దోమ మండలం దాదాపూర్ గ్రామానికి చెందిన చెన్నయ్య అడుగుల చిరుతల భజన బృందానికి, నవాబుపేట మండలం చింతల్ పేటకు చెందిన శిరీష రెడ్డి మహిళా కోలాటం,బతుకమ్మ బృందానికి,యాలాల మండలం జుంటిపల్లికి చెందిన వెంకటయ్య తోలుబొమ్మలాట బృందానికి అవకాశం లభించడంతో 4 కళారూపాలు, 64 మంది కళాకారులు ప్రదర్శన నిర్వహించనున్నారు.సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగే వేడుకలకు ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, సినీనటుడు మురళీమోహన్, సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కేవీ రమణ చారి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంచు లింగయ్య,మహిళా నాయకురాళ్లు విజయశ్రీ, కవిత హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు : సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్



కేశంపేట, ఆగస్టు 30 (జనం సాక్షి): గ్రామంలో ఉన్న అర్హులందరికీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్ అన్నారు. మండల పరిధిలోని భోధునం పల్లి గ్రామంలో వెంకటాపురం భారతమ్మ నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో సర్పంచ్ నాగేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు లేని పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నారని అన్నారు. అనంతరం లబ్ధిదారు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , సర్పంచ్ నాగేశ్వర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెయిల్ గిరి యాదగిరి, వెంకటాపురం నరసింహ , వెంకటాపురం శ్రీను, బాయి గద్ద యాదగిరి పాల్గొన్నారు.

## బస్సు కోసం వేచి ఉన్న మహిళను ఢీకొన్న బైక్.. మృతి

బొంరాస్‌పేట, ఆగస్టు 30 (జనం సాక్షి): గృహప్రవేశానికి వెళ్లేందుకు బస్సు కోసం వేచి ఉన్న మహిళను అతివేగంగా వచ్చిన బైక్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన బొంరాస్‌పేట మండలం తుంకిమెట్ల చౌరస్తాలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై బాల వెంకటరమణ తెలిపిన వివరాల ప్రకారం.. జానకంపల్లి గ్రామానికి చెందిన దువ్వ చంద్రమ్మ (58) దుద్యాల మండలం లగచర్లలో బంధువుల గృహప్రవేశానికి వెళ్లేందుకు తుంకిమెట్ల చౌరస్తాలో బస్సు కోసం వేచి ఉన్నారు. అదే సమయంలో మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం షేక్‌పల్లికి చెందిన రమేష్ బైక్‌పై అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి ఆమెను ఢీకొట్టాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చంద్రమ్మను తాండూరు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతురాలి బంధువు దువ్వ సాయప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

కేశంపేట ఆగస్టు 30( జనం సాక్షి ): యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని యోగా గురువు కుక్కల నరసింహ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కుక్కల నరసింహ ఆధ్వర్యంలో యోగా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. యోగ కేంద్రాన్ని సీఐ నరహరి, పతాంజలి యోగ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సూరం రామయ్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు నరసింహ యోగా సాధన తో పాటు శీర్షాసనాలు, నౌలి ప్రక్రియను ప్రదర్శించారు. ప్రస్తుత కాలంలో ఒత్తిడి, ఆందోళన సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో యోగా చేయడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగాను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జం సంతోష్ శ్రీశైలం యాదవ్, నాయకులు వెంకట్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, అనసూయమ్మ, మల్లేష్, శ్యామ్ సుందర్ రెడ్డి, అమరేష్, యాదయ్య, వినయ్ కుమార్, గుంటి ఆంజనేయులు, గౌస్, రామచంద్రయ్య, చంద్రకళ, ఉజ్వల్, శివుడు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



మొయినాబాద్ ఆగస్టు 31 జనం సాక్షి : గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని బాకారం గ్రామ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ తెలిపారు. మొయినాబాద్ మండలం బాకారం గ్రామ పంచాయతీ ఆవరణలో ఆదివారం లిమ్స్ న్యూరో కార్డియో ఆసుపత్రి ఆధ్వర్యంలో రోగులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పేద ప్రజలు తమకు జబ్బులు వస్తే కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లలేని పరిస్థితి ఉంటుందని, అలాంటిది కార్పొరేట్ ఆసుపత్రి వారే స్వయంగా గ్రామీణ ప్రాంతాలకు వచ్చి వైద్యం చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఉచిత వైద్య పరీక్షలు ఉచిత రక్త పరీక్షలు అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు నిర్వహించేందుకు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. రోగులకు న్యూరాలజీ కార్డియాలజీ ఆర్థోపెడిక్, ప్రసూతి సేవలు, యూరాలజీ, చర్మవ్యాధి కంటి వ్యాధి తదితర వ్యాధులకు తమ ఆసుపత్రిలో చికిత్స అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయభాస్కర్ గౌడ్, మాజీ సర్పంచ్ సుధాకర్ యాదవ్ గ్రామ ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి, ఉమారాణి బిక్షపతి గౌడ్, కొండకళ్ళ అమృతవల్లయ్య, మరియు బిక్షపతి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, ఎదీఖ వడ్ల మీనాక్షి, ఆశావర్కర్లు వడ్ల స్వప్న, అనిత, నిర్మల మరియు గ్రామస్థుల తదితరులు పాల్గొన్నారు.

## మట్టిని తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత



కేశంపేట, ఆగస్టు 30( జనం సాక్షి) : మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామం నుండి షాద్ నగర్ పట్టణానికి అక్రమంగా మట్టిని రవాణా చేస్తున్న రెండు టిప్పర్లను శనివారం రాత్రి పోలీసులు పట్టి వేశారు. సీఐ నరహరి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామ శివారులో పోలీసు కానిస్టేబుళ్లు కిరణ్ కుమార్, శివుడు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మట్టి లోడ్ తో వెలుస్తున్న టిప్పర్లను గుర్తించారు. వాహనాలను ఆపి డ్రైవర్లు దీరేందర్ యాదవ్, అజిత్ యాదవ్ లను విచారించగా మట్టి రవాణాకు సంబంధించిన అనుమతులు లేకపోవడంతో టిప్పర్లను పోలీస్ స్టేషన్ కు తరలించారు. వాహనాల డ్రైవర్లతోపాటు యజమానులు జరుపుల శంకర్, నేనావత్ బాబు లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

# తెలంగాణలో బీజేపీ జెండా ఎగరాలి



తాండూరు, ఆగస్టు 30 (జనంసాక్షి): తెలంగాణ గడ్డపై బీజేపీ జెండా రెపరెపలాడేలా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. తాండూరు పట్టణంలోని వీరశైవ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా యు. రమేష్‌కుమార్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ దేశభక్తి, నిబద్ధత, ప్రజాసేవకు ప్రతీక అన్నారు. కాంగ్రెస్ పాలన కమిషన్ల ప్రభుత్వంగా మారిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బీజేపీనే ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించాలంటే బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రతి కార్యకర్త గ్రామ, బూత్ స్థాయి నుంచి ప్రజలతో మమేకమై పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. రమేష్ కుమార్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశ భద్రత, అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. తాండూరు నుంచి పార్టీ బలోపేతానికి కొత్త ఉపునిచ్చి మూడు అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించేలా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గౌతమ్‌రావ్, మాజీ ఎమ్మెల్యేలు రత్నం, గువ్వల బాలరాజు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలు, మార్షల్ ఆర్ట్స్‌లో రాణించాలి : మాజీ చైర్మన్ చంద్రారెడ్డి

### కరాటే క్రీడ మాత్రమే కాదు.. జీవిత పాఠం
### మాజీ కౌన్సిలర్ పంగ హరిబాబు

### సాయి సంజీవ నగర్‌లో విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ ప్రారంభం



**కీసర, ఆగష్టు 30 (జనంసాక్షి) :** సాయి సంజీవ నగర్ కాలనీలోని కమిటీ హాల్‌లో విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ వార్డు కౌన్సిలర్ పంగ హరిబాబు, టెక్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జామినర్ ఇండియా ఆర్.మల్లికార్జున గౌడ్ హాజరై అకాడమీని ప్రారంభించారు.

**క్రీడలు, మార్షల్ ఆర్ట్స్‌లో రాణించాలి : చంద్రారెడ్డి**

ఈ సందర్భంగా మాజీ చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. నేటి పరిస్థితుల్లో విద్యార్థులకు విద్యతో పాటు ఆత్మరక్షణ నైపుణ్యాలు కూడా ఎంతో అవసరమన్నారు. కరాటే శిక్షణ వల్ల శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని చెప్పారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు, మార్షల్ ఆర్ట్స్‌లో రాణించాలని సూచించారు.



**కరాటే క్రీడ మాత్రమే కాదు.. జీవిత పాఠం : పంగ హరిబాబు**

మాజీ వార్డు కౌన్సిలర్ పంగ హరిబాబు మాట్లాడుతూ కరాటే కేవలం క్రీడ మాత్రమే కాదని, జీవితంలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించే సాధనమని అన్నారు. ప్రతి విద్యార్థి ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ యువతకు మంచి వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. టెక్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జామినర్ ఇండియా ఆర్.మల్లికార్జున గౌడ్ మాట్లాడుతూ.. మార్షల్ ఆర్ట్స్ ద్వారా విద్యార్థుల్లో మానసిక, శారీరక సామర్థ్యాలు పెంపొందుతాయని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులను తీర్చిదిద్దడమే అకాడమీ లక్ష్యమని పేర్కొన్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎన్.విజయ్ మాట్లాడుతూ.. కాలనీలోని చిన్నారులు, యువతకు నాణ్యమైన కరాటే శిక్షణ అందించేందుకు ఈ అకాడమీ ఉపయోగపడుతుందన్నారు. మాస్టర్ మోహన్ నాయక్ శిక్షణ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్రీడలు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసానికి పునాది

- సెంట్రల్ ట్యాక్స్, కస్టమ్స్, జీఎస్టీ విభాగం సబ్ఇన్‌స్పెక్టర్ ప్రవళిక
- విజేతలకు సర్టిఫికెట్లు, సిల్వర్ మెడల్స్ ప్రదానం
- లీడ్ ఇండియా భారతరత్న పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**కీసర (జనంసాక్షి) :** క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని సెంట్రల్ ట్యాక్స్, కస్టమ్స్, జీఎస్టీ విభాగం సబ్‌ఇన్‌స్పెక్టర్ సి.ప్రవళిక అన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించే లక్ష్యంతో లీడ్ ఇండియా భారతరత్న పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమానికి సెంట్రల్ ట్యాక్స్, కస్టమ్స్, జీఎస్టీ విభాగం సబ్‌ఇన్‌స్పెక్టర్ సి.ప్రవళిక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గార్డ్ ఆఫ్ ఆనర్‌తో ప్రారంభమైన కార్యక్రమంలో మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బ్యాడ్జ్ పిన్నింగ్, ప్రార్థనా గీతం, టార్చ్ బేరింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథి ప్రవళిక జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించారు. స్పోర్ట్స్ ఫ్లాగ్‌ను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సి.ప్రవళిక మాట్లాడుతూ.. విద్యాభ్యాసంతో పాటు క్రీడల్లోనూ రాణించేలా విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన 'దంగల్' నృత్యం, మహిళా సాధికారతపై 12వ తరగతి విద్యార్థుల స్కిట్ ఆకట్టుకున్నాయి. ప్రముఖ క్రీడాకారుల వేషధారణలో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అండర్-14, అండర్-17 విభాగాల్లో నిర్వహించిన ఫుట్‌బాల్, క్రికెట్, ఖో--ఖో పోటీల్లో




విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు, సిల్వర్ మెడల్స్ అందజేసి అభినందించారు. వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానించారు.

విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం

పాఠశాల ప్రిన్సిపాల్ రాధా రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, సమగ్ర వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించగలరని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం ముఖ్య అతిథి సి. ప్రవళికను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ వేడుకల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








# ట్రినిటీతో ఆరోగ్య భరోసా

### కుందన్‌పల్లిలో ఉచిత వైద్య శిబిరం
### 160 మందికి ఉచిత వైద్య సేవలు

**కీసర, ఆగష్టు 30 (జనంసాక్షి) :** ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ట్రినిటీ హాస్పిటల్ నిరంతరం కృషి చేస్తుందని, భవిష్యత్తులో కూడా మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామని ట్రినిటీతో నిర్వాహకులు తెలిపారు. దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని కుందన్‌పల్లి రామలింగేశ్వర కాలనీలో ట్రినిటీ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి, పద్మాస్ ట్రినిటీ ఐవీఎఫ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 160 మంది కాలనీవాసులు వైద్య సేవలు పొందారు. బీపీ, రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్, పల్స్, బరువు, ఎస్పీఓ2 పరీక్షలతో పాటు జనరల్ ఫిజీషియన్, గైనకాలజీ, దంత, కంటి, ఫిజియోథెరపీ నిపుణుల సలహాలు అందించారు. డా.ఎస్‌డీఎస్ రాజు, డా.ప్రగతి ఆధ్వర్యంలోని వైద్య బృందం పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు ఇచ్చారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజారెడ్డి, చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సీఐటీయూ కార్యదర్శి బంగారు నర్సింహారావు శిబిరాన్ని సందర్శించి నిర్వాహకులను అభినందించారు. ట్రినిటీ హాస్పిటల్ ప్రతినిధులు అమృత్‌రాజ్, ఎలిజబెత్, క్యాంప్ మేనేజర్ ప్రవీణ్ పర్యవేక్షణలో శిబిరం నిర్వహించారు.

# అక్షత్ర లాడ్జీలో వ్యక్తి అనుమానాస్పద మృతి



**తాండూరు అగస్టు 30(జనంసాక్షి) :** పట్టణంలో ని అక్షత్ర లాడ్జీలో ఒక వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండటం కలకలం రేపింది. మృతుడిని బండి దశరథ రెడ్డి, వయస్సు సుమారు 50 సంవత్సరాలుగా గుర్తించారు. ఇతను ఈ నెల 25వ తేదీన లాడ్జీలో రూమ్ తీసుకుని ఉంటున్నాడు. రోజూ బయటికి వెళ్లి వస్తుండేవాడు. అయితే శనివారం సాయంత్రం నుంచి బయటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన లాడ్జీ మేనేజర్, సిబ్బంది వెళ్లి చూడగా అతను కదలకుండా పడి ఉన్నాడు. వెంటనే వారు పోలీస్ స్టేషన్ కు వచ్చి సమాచారం ఇచ్చారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు మాట్లాడుతూ అక్షత్ర లాడ్జీలో ఒక వ్యక్తి దశరథ రెడ్డి బండి, వయసు సుమారు 50 ఏళ్ల వ్యక్తి చనిపోయి పడి ఉన్నాడు. ఇతను 25వ తేదీ రూమ్ తీసుకుని ఉన్నాడు. రోజు బయటికి వెళ్తూ వస్తూ ఉండేవాడు, శనివారం సాయంత్రం నుంచి బయటికి రాకపోవడంతో అనుమానం వచ్చి మేనేజర్, సిబ్బంది చూసి కదలడం లేదని తెలిసి పోలీస్ స్టేషన్ కు వచ్చి సమాచారం ఇచ్చారు. అతని భార్యకు ఇన్ఫర్మేషన్ ఇచ్చాం. ఆమె వచ్చిన తర్వాత దరఖాస్తు ఆధారంగా కేసు నమోదు చేస్తాంమని తెలిపారు. మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం తరలించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# పైలెట్ రోహిత్ రెడ్డికి రాఖీ కట్టిన కౌన్సిలర్ పటేల్ సుప్రీత కరుణాకర్



**తాండూరు అగస్టు 30(జనంసాక్షి)** రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని వార్డు నెంబర్ 34 మున్సిపల్ కౌన్సిలర్ పటేల్ సుప్రీత కరుణాకర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పటేల్ సుప్రీత కరుణాకర్ ప్రత్యేకంగా వార్తా కథనంలోకి మాట్లాడుతూ.. తమకు అన్నలా అండగా నిలుస్తూ, ప్రతి కష్టంలో తోడుగా ఉంటున్న తమ నాయకుడు పైలెట్ రోహిత్ రెడ్డి గారికి రాఖీ కట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ సందర్భంగా తన సోదరుడు, తమ నాయకుడు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. తాండూరు నియోజకవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## వృద్ధులకు మానసిక ఉల్లాసం ఎంతో అవసరం : విజయ్‌కుమార్ గైక్వాడ్

**ఆల్వాల్, ఆగస్టు 30(జనంసాక్షి) :** వృద్ధులకు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంపై అవగాహన ఎంతో అవసరమని 'సేవ పరమో ధర్మ' వ్యవస్థాపక అధ్యక్షుడు విజయ్‌కుమార్ గైక్వాడ్ అన్నారు. ఆదివారం ఆల్వాల్‌లోని శ్రీ లక్ష్మీనరసింహ వృద్ధాశ్రమంలో సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో వృద్ధులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులతో చిన్నపాటి యోగా ఆసనాలు చేయించి, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వృద్ధాప్యంలో ఆనందంగా జీవించేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వృద్ధులకు అల్పాహారం అందించారు. వృద్ధులను ఆప్యాయంగా పలకరించి, వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. వారితో కొంత సమయం గడుపుతూ ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు చిందించేలా చేశారు. జీవితంలో ఎన్నో విజయాలు, అపజయాలను చవిచూసి వృద్ధాప్యంలోకి వచ్చిన వారి ఆరోగ్యం, మానసిక ఉల్లాసంపై అవగాహన కల్పించే కార్యక్రమాలను తమ సంస్థ నిరంతరం నిర్వహిస్తుందని విజయ్‌కుమార్ గైక్వాడ్ తెలిపారు. కార్యక్రమంలో జే. నర్సింగ్‌రావు, రహమతుల్లా, రాజులాల్, సోనీ జాదవ్, సుక్క రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమర్థుడికే డీసీసీ పగ్గాలు

### ఎల్బీనగర్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐసీసీ పరిశీలకులు పీవీ మోహన్

**ఎల్బీనగర్ ఆగస్టు 30 (జనం సాక్షి) :** ఎల్బీనగర్ రంగారెడ్డి జిల్లా నూతన డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియలో భాగంగా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం కింద ఎల్బీనగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం కర్మన్‌ఘాట్‌లోని ఎన్ విలేజ్ కన్వెన్షన్‌లో నిర్వహించారు. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్



ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఏఐసీసీ పరిశీలకులు, కర్ణాటక ఎమ్మెల్సీ పీవీ మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీవీ మోహన్ మాట్లాడుతూ ఆర్థికంగా దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న రంగారెడ్డి జిల్లాకు సమర్థవంతమైన నాయకుడిని డీసీసీ అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని సూచించారు. బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, టీపీసీసీ పరిశీలకులు పటేల్ రమేష్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ పీవీ శ్రీనివాస్, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు డీసీసీ అధ్యక్షుడిగా సేవలందించిన చల్లా నరసింహారెడ్డిని ఘనంగా సన్మానించారు.

## మాతృమూర్తి ఈశ్వరమ్మకి ఘన నివాళి

### భద్రేశ్వర సన్నిధిలో అన్నదానం

**యాలాల అగస్టు 30(జనంసాక్షి)** యాలాల మండలం దేవనూర్ గ్రామానికి చెందిన లింగమంతుల ఈశ్వరమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఘనంగా నివాళు



లర్పించారు.ఆదివారం తాండూరు పట్టణంలోని పురాతన, ప్రసిద్ధ శ్రీ భావిగి భద్రేశ్వర దేవాలయ దాసోహంలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు, స్థానికులకు అన్నదానం చేశారు.కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, మా అమ్మ లింగమంతుల ఈశ్వరమ్మ మా కుటుంబానికి ఎంతో ఆదర్శం. ఆమె చూపిన మార్గంలోనే మేము నడుస్తున్నామని, ఆమె మొదటి వర్ధంతి సందర్భంగా ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ రాఘవేంద్ర స్వామి మధ్య ఆరాధన

### పాల్గొన్న బుయ్యని శ్రీనివాస్ రెడ్డి

**తాండూరు అగస్టు 30(జనంసాక్షి) :** శ్రీ రాఘవేంద్ర స్వామివారు సజీవంగా బృందావన ప్రవేశం చేసిన పవిత్రమైన రోజును పురస్కరించుకుని నిర్వహించే మధ్య ఆరాధన మహోత్సవ కార్యక్రమంలో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన విశేష పూజా కార్యక్రమాల్లో శ్రీనివాస్ రెడ్డి పాల్గొని శ్రీ రాఘవేంద్ర స్వామివారిని దర్శించుకుని స్వామివారి





తీర్థప్రసాదాలను స్వీకరించారు.మధ్య ఆరాధన సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో బ్రాహ్మణ సోదరులతో కలిసి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా శ్రీ రాఘవేంద్ర స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బ్రాహ్మణ సమాజం కమిటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## చక్రం తిప్పిన క్రీడా స్ఫూర్తి

**జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా సైక్లింగ్ పోటీలు**

### కీసర నుంచి యాదగిరిపల్లి వరకు 50 మంది క్రీడాకారుల భాగస్వామ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30(జనంసాక్షి) :** జాతీయ క్రీడా దినోత్సవం 2026 సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఆదివారం సైక్లింగ్ పోటీలు నిర్వహించారు. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. కీసర ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ నుంచి యాదగిరిపల్లి ఎక్స్‌రోడ్ వరకు నిర్వహించిన సైక్లింగ్ పోటీల్లో సుమారు 50 మంది క్రీడాకారులు





పాల్గొన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, ఆరోగ్యకర జీవన విధానంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అభిలాష్, జిల్లా యువజన క్రీడల అధికారి వై.దామోదర్ రెడ్డి, ఖేలో ఇండియా సైక్లింగ్ కోచ్ కృష్ణ, మేడ్చల్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పాల్ రాస్, ట్రెజరర్ జి.నరేష్, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్.సాయికృష్ణ, ఎం.రత్నాకర్, కె.పి.విజయ్ కుమార్, భాగ్యరాణి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మక్త మహబూబ్ పేటలో టిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన వాసిలి

**శేరిలింగంపల్లి, ఆగస్టు 30 (జనంసాక్షి) :** శేరిలింగపల్లి లో తెలంగాణ రక్షణసేన పార్టీ మూడవ జెండాను ఆదివారం ఆ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి వాసవి చంద్రశేఖర ప్రసాద్ నేతృత్వంలో ఘనంగా ప్రారంభించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన తెలంగాణ రక్షణసేన జెండా పండుగలో భాగంగా తెలంగాణ రక్షణ సేన(టిఆర్ఎస్) జెండా శేరిలింగంపల్లిలో మక్తా మహబూబపేట్ డివిజన్‌లో డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు గుండె దయానంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా నియోజకవర్గ ఇన్చార్జి వాసిలి హాజరై జెండాను ఆవిష్కరించారు. ఇందులో భాగంగా గుండె దయానంద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలిని కొనసాగించి మక్తా మహబూబపేట్ చౌరస్తాలో బహిరంగ సభ నిర్వహించి తెలంగాణ రక్షణ సేన జెండాని





ఆవిష్కరించడం గమనార్హం. ఈ క్రమంలో చంద్రశేఖర ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణసేన పార్టీ అధికారం లోకి రాగానే పార్టీ అమలు చేసే పాంచజన్యం గురించి మరియు సామజిక న్యాయ తెలంగాణ గురించి వాసిలి ప్రజలకు తెలియచేయడం ప్రజలకు వివరించారు. రాబోయే 2028 సార్వత్రిక ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ విజయం పక్కా అని కవిత తెలంగాణ రాష్ట్రానికి మొట్టమొదటి మహిళా ముఖ్యమంత్రిగా చరిత్రను సృష్టించడం ఖాయమని ఆయన భరోసాను వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు లావణ్య, షేక్ అస్లాం, సందీప్,కుమార్ కూర్మ, విష్ణు చారీ, మురుగేసాన్, ప్రభు, ప్రభు ముదిరాజ్, లక్ష్మి, మాదవి, ప్రవీణ్, రఘు, మనోజ్, షేక్ వలి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలు



**మోమిన్ పేట ఆగస్టు 30 ( జనం సాక్షి) :** మోమిన్ పేట మండలంలో కేసారం , ఎన్కపల్లి,కసిలాబాద్,, కసిలాబాద్ తండా, గ్రామాల్లో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశానుసారం మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నే శంకర్ యాదవ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కోసిగి సురేందర్, నా ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు ఇంటి యజమానులకు పట్టు వస్త్రాలు సమర్పించి గృహప్రవేశాలకు హాజరయ్యారు, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని, మిగిలిన లబ్ధిదారులకు, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని వారు అన్నారు, ఇండ్లు రాలేదని దిగులు కింద వద్దని, ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్ మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, వై మహేందర్ రెడ్డి మోమిన్‌పేట మండల సర్పంచుల సంఘశీ అధ్యక్షుడు కోస్గి సురేందర్, ఎన్కపల్లి ఉప సర్పంచ్ ఎండీ మానన్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు,సుభాష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంత్ స్వామి, మణెయ్య నర్సింలులి అప్సర్ ,వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యాచారంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



**యాచారం, ఆగస్టు 30(జనం సాక్షి)** యాచారం మండల కేంద్రంలో ముత్యాలమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరిగాయి. ఏటా శ్రావణ మాసంలో నిర్వహించే ఈ సాంప్రదాయ పండుగలో స్థానిక మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచే మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి, పసుపు, కుంకుమ, వేప ఆకులతో అలంకరించిన బోనాల ఘటాలను నెత్తిన పెట్టుకుని డప్పు చప్పుళ్ల నడుమ ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో ముత్యాలమ్మ తల్లికి బోనాలను నైవేద్యంగా సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. పోతురాజుల విన్యాసాలు, శివశక్తుల పూనకాలతో యాచారం పురవీధులన్నీ ఆధ్యాత్మిక శోభతో కోలాహలంగా మారాయి. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్



**కొడంగల్, ఆగస్టు 30 (జనం సాక్షి):** కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు వడ్డెర గల్లీలో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్ పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ ఆదేశాల మేరకు జరుగుతున్న పనుల పురోగతిని ఆయన పరిశీలించి, పనులు నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను సమన్వయంతో చేపట్టాలని తెలిపారు.మున్సిపల్ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వైస్ చైర్మన్ శంకర్ నాయక్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్‌గా సంతోష్ కుమార్



**కొడంగల్, ఆగస్టు 30 (జనం సాక్షి):** కొడంగల్ మండలం పాటిమీదీ పల్లి గ్రామానికి చెందిన సంతోష్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ పార్టీ కోసం గతంలో తాను చేసిన సేవలను గుర్తించి మరోసారి మండల వైస్ ప్రెసిడెంట్‌గా అవకాశం కల్పించినందుకు మండల పార్టీ నాయకులకు, అధిష్ఠానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత అంకితభావంతో పనిచేస్తానన్నారు.

## ఉపసర్పంచుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతా

### దుద్యాల మండల నూతన ఉపసర్పంచుల సంఘం అధ్యక్షులు మహేష్ యాదవ్

### మండల ఉపసర్పంచుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**దుద్యాల, ఆగస్టు 30 ( జనం సాక్షి):** ఉప సర్పంచ్ల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడతానని దుద్యాల మండల నూతన ఉపసర్పంచుల సంఘం అధ్యక్షులు మహేష్ యాదవ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో రాష్ట్ర ఉపసర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శామప్ప, వికారాబాద్ జిల్లా అధ్యక్షురాలు నందిని నరేందర్ సాగర్, జిల్లా గౌరవ అధ్యక్షులు రామేశ్వర్, జిల్లా ఇన్చార్జి ప్రవీణ్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, అంజి యాదవ్ ఆధ్వర్యంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్షులుగా మహేష్ కుమార్ (హకీంపేట),గౌరవ అధ్యక్షులుగా ఖాజా మైనోద్దీన్(గౌరారం),ఉపాధ్యక్షులుగా సంజీవ్ (దుద్యాల),అనురాధ (పోలేపల్లి),ప్రధాన కార్యదర్శిగా మహేష్ ముదిరాజ్ (లగచర్ల), కార్యదర్శులుగా రమేష్ చౌహన్,దశరథ్,కోశాధికారిగా శ్రీనివాస్ రెడ్డి,సలహాదారుగా హనుమాన్ నాయక్, తులసిరామ్,రాములు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో తాండూరు మండల అధ్యక్షురాలు కవిత జగదీష్,ఉపాధ్యక్షులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీగా నియామకం



**కొడంగల్ ,ఆగస్టు 30 (జనం సాక్షి)** కోడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీగా అంగడి రాయిచూర్ గ్రామానికి చెందిన కోమటి నవీన్ కుమార్ ను ఎన్నుకున్నారు.ఈ బాధ్యతను అప్పగించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరియు నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## కాలం మారిన స్నేహం మరువరానిది..

### స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**దుద్యాల ,ఆగస్టు 30 (జనం సాక్షి):** కాలం మారినా స్నేహం మరువరానిదని నిరూ పించారు మండల పరిధిలోని హకీంపేట్ జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 2002లో పదవ తరగతి పూర్తి చేసుకున్న స్నేహితులు. వివరాల్లోకి వెళితే లగచర్ల గ్రామానికి చెందిన తోటి స్నేహితుడు శేఖర్ ఈనెల 11న మృతి చెందాడు. స్నేహితుడి కుటుంబాన్ని ఎలాగైనా ఆదుకోవాలని కృతనిచ్చేయంతో స్నేహితులు అందరూ కలిసి సోమవారం శేఖర్ భార్య పిల్లలకు రూ.40,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.తమ స్నేహితుడిని గుర్తు చేసుకుని, మన మధ్య లేకపోవడం బాధాకరమని కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, రాఘవేందర్ యాదవ్, శ్రీనివాస్, ఆంజనేయులు యాదవ్,సామ్య నాయక్, సాయిలు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాలను మనమే కాపాడుకోవాలి : బుక్క వేణుగోపాల్



**శంషాబాద్, ఆగస్టు30 (జనంసాక్షి) :** పాశంబండ వీరాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణ కార్యక్రమానికి రూ.5 లక్షల విరాళం అందజేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని బీజేపీ రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్ తెలిపారు. ఆదివారం శ్రీ పాశంబండ వీరాంజనేయ స్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న ఆయన, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.5 లక్షల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బుక్క వేణుగోపాల్ మాట్లాడుతూ సనాతన ధర్మంలో భాగమైన హిందూ దేవాలయాలను మనమే కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి, అనంత నాయుడు పాల్గొన్నారు.

## కార్మికుడి ప్రమాదంపై అధికారుల నిర్లక్ష్యం వీడాలి

**రాజేంద్రనగర్,ఆగస్టు30(జనంసాక్షి) :** విధుల్లో గాయపడిన మున్సిపల్ కార్మికుడిని పట్టించుకోని అధికారులు విధులు నిర్వహిస్తుండగా ప్రమాదానికి గురైన మున్సిపల్ పారిశుధ్య కార్మికుడిని అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ అండ్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం అధ్యక్షుడు టి. ఆనంద్‌తో కలిసి శివరాంపల్లిలో గాయపడిన కార్మికుడు ఎస్. రామచంద్రయ్యను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 28న గగన్‌పాడ్--శాతంరాయి సర్వీస్ రోడ్డులో పారిశుధ్య విధులు నిర్వహిస్తుండగా బైక్ ఢీకొనడంతో రామచంద్రయ్య రెండు మోకాళ్లు, నడుముకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. ప్రమాదం జరిగి మూడు రోజులైనా అధికారులు పరామర్శించకపోవడం బాధాకరమన్నారు. కార్మికుల ఆరోగ్యంపై అధికారులు స్పందించి, బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



## ఖానాపూర్‌లో రూ.5 లక్షల ఎంపీ నిధులతో సీసీ రోడ్డు ప్రారంభం

**చేవెళ్ల, ఆగస్టు 30 (జనంసాక్షి)** ఖానాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఎంపీ నిధుల కింద మంజూరైన రూ.5 లక్షల విలువైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ గజ్జగాని సింధూర వెంకటేష్, ఉపసర్పంచ్ ఇందిరమ్మ ఆదివారం ప్రారంభించారు. ఈ సంధ్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉండేలా రహదారి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామస్థుల రాకపోకలకు ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, బీజేపీ గ్రామ అధ్యక్షులు కొత్తకాపు గోవర్ధన్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు మొగిలిగిద్ద సత్యనారాయణ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, బీజేపీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ తుల్జా భవాని దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**రాజేంద్రనగర్,ఆగస్టు30(జనంసాక్షి)** : నార్సింగిలో శ్రీ తుల్జా భవాని దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం, గజస్తంభ, శిఖర ప్రతిష్ఠాపన, శాంతి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్, మాజీ వార్డు నంబర్ మహేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సాయిరాం ముదిరాజ్, ఆలయ నిర్మాణకర్తలు ధరంకార్ కుటుంబ సభ్యులు యాదిలాల్, కిషన్ జీ, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన వితరణ నిర్వహించారు.

## బోర్ మోటార్‌కు సహాయం



**మొయినాబాద్ (జనంసాక్షి)** : స్వామి శరణం స్వామి మన అయ్యప్ప స్వామి గుడి లో ఉన్న బోర్ మోటర్ కాలిపోయిందని తెలుసుకొని మన గ్రామానికి చెందిన కుమ్మరి పాండు తండ్రి కుమ్మరి అంతయ్య 33, 000రూపాయలు పెట్టి కొత్త మోటార్ ఇప్పించారు. వారిని మన అయ్యప్ప కమిటి సభ్యుల తరపున మరియు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.అలాగే ఆ మోటార్ ను మెకానిక్ శ్రీను, వెంకటేష్ ఇద్దరు కలిసి ఫ్రీ గా ఫిట్టింగ్ చేసినారు వీళ్ళని కూడా మన అయ్యప్ప కమిటి సభ్యుల తరపున మరియు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సర్పంచ్ మద్య కృష్ణ సభ్యుడు సామ రామ్మోహన్ రెడ్డి కట్కూరు చిరంజీవి గౌడ్ భూపాల్ రెడ్డి వేముల శ్రీనివాస్ గౌడ్ వెంకటేష్ గౌడ్ తదితరులు ఉన్నరు

## టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**మల్కాజిగిరి ఆగస్టు 30 (జనంసాక్షి)** : వినాయక నగర్ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.సంఘం అధ్యక్షుడిగా సిహెచ్. శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనరల్ సెక్రటరీ పదవికి నిర్వహించిన పోలింగ్‌లో భీమన్ నరేష్ విజయం సాధించారు.సలహాదారు జి. రాజేష్,ఉపాధ్యక్షులు చంద్రయ్య, నాగేందర్,కోశాధికారి షేక్ ఫరీద్,సంయుక్త కార్యదర్శులు సాగర్, రాజు,కార్యవర్గ సభ్యులు సురేష్, మురళి, కిషోర్, రామ్మోహన్ లను ఎన్నుకున్నారు,నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. మెకానిక్‌ల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.



## కొమరబండలో ఘనంగా మైసమ్మ బోనాలు

**షాబాద్, ఆగస్టు 30(జనం సాక్షి);** మండల పరిధిలోని కొమరబండ లో మైసమ్మ బోనాల పండుగను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మైసమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆవంచ దేవేందర్ రెడ్డి, సాయికుమార్, నర్సింలు, రాజు, గోపాల్, ప్రభాకర్, వెంకట్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అండగా సత్య సాగర మాణిక్యాంబ కాపు ఛారిటబుల్ ట్రస్ట్

**హయత్ నగర్, ఆగస్టు 30 (జనం సాక్షి)** : విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో సత్య సాగర మాణిక్యాంబ కాపు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వనస్థలిపురం కాపు భవన్‌లో స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ బొలిశెట్టి నరసింహారావు (తాతాలు) ఆధ్వర్యంలో 22 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున స్కాలర్‌షిప్‌లు అందజేశారు. వీరిలో 17 మంది కాపు విద్యార్థులు, ఐదుగురు ఇతర విద్యార్థులు ఉన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ట్రస్ట్ అందిస్తున్న సహాయం అభినందనీయమన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. అదేవిధంగా వయోవృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అనారోగ్యంతో బాధపడుతున్న దాదాపు 75 మందికి గత 18 నెలలుగా ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున ఆర్థిక సహాయం అందించడం గొప్ప విషయమని ఎమ్మెల్యే ప్రశంసించారు. కాపు



భవన్ అభివృద్ధి పనులకు రూ.12 లక్షలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖరరెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, జనరల్ సెక్రటరీ సుబ్బారాయన్, ట్రస్ట్ సభ్యులు రామారావు, తోట వెంకటేశ్వర్లు, తూము నాగభూషణం, నారాయణమూర్తి, రుద్ర శ్రీనివాస్, సూరిబాబు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు యువనేత రొంపల్లి సంతోష్‌కు పదవీ యోగం

### రొంపల్లికి తీరిన నిరీక్షణ.. రాష్ట్ర కార్పొరేషన్‌లో ఛాన్స్

### హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి

### కాంగ్రెస్‌లో కష్టానికి గుర్తింపు

### రొంపల్లి సంతోష్‌కు రాష్ట్ర కార్పొరేషన్ పదవి ఖాయం

**తాండూరు అగస్టు 30(జనంసాక్షి)** రాష్ట్రంలోని నామినేటెడ్ కార్పొరేషన్ పదవుల్లో తాండూరు యువనేత రొంపల్లి సంతోష్ కుమార్ కు అవకాశం కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.శనివారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని





యువనేత రొంపల్లి సంతోష్ కుమార్ ను ముందుగా ఎంపీ వేం నరేందర్ రెడ్డి వద్దకు తీసుకువెళ్లారు. అనంతరం అక్కడి నుండి నేరుగా హైదరాబాద్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోసం ఎనలేని సేవలు అందిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న రొంపల్లి సంతోష్ కుమార్ కు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సీఎంను కోరారు.వారి విజ్ఞప్తికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. పార్టీ కోసం కష్టపడే యువ నాయకులను తప్పకుండా ప్రోత్సహిస్తామని, రాబోయే కార్పొరేషన్ నియామకాల్లో సంతోష్ కుమార్ కు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.సీఎం హామీతో తాండూరు కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# ఏసీబీకి ఫిర్యాదు చేసినందుకే మిల్లును కూల్చేశారు

- అన్ని అనుమతులు ఉన్నా కక్షసాధింపుతో చర్యలు చేపట్టారు
- జిల్లా రెవెన్యూ, సివిల్ సప్లైస్ అధికారులపై న్యాయపోరాటం చేస్తా: సాంభశివ ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని

**వనపర్తి బ్యూరో ఆగస్టు30 జనంసాక్షి**

ఏసీబీకి ఫిర్యాదు చేసినందుకే తనపై కక్షసాధింపు చర్యలకు పాల్పడి, అన్ని అనుమతులు ఉన్న సాంభశివ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్‌మిల్లును అధికారులు కూల్చివేశారని మిల్లు యజమాని రమావత్ సమన్ నాయక్ ఆరోపించారు. జిల్లా రెవెన్యూ, సివిల్ సప్లైస్ అధికారుల తీరుపై న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. శనివారం వనపర్తిలో మీడియాతో తన ఆవేదనను వెల్లడించారు.

కొత్తకోట మండలం విలియంకొండ గ్రామ శివారులోని తమ రైస్‌మిల్లుకు ప్రభుత్వ శాఖల నుంచి అవసరమైన అన్ని అనుమతులు ఉన్నాయని సమన్ నాయక్ తెలిపారు. నలా కన్వర్షన్ ఆర్డర్, డీటీసీపీ అనుమతి, ఫ్యాక్టరీస్ అనుమతి, కాలుష్య నియంత్రణ మండలి అనుమతి, జీఎస్టీ రిజిస్ట్రేషన్, విద్యుత్ ఒప్పందం, ఎఫ్ఎస్ఎస్ఏఐ అనుమతి, సివిల్ సప్లైస్ శాఖ ఎన్ఓసీ తదితర పత్రాలు తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. అయినప్పటికీ అధికారులు తన మిల్లును కూల్చివేశారని ఆరోపించారు.

**ఏసీబీకి ఫిర్యాదు చేసినందుకేనా?**

2025--26 ఖరీఫ్‌కు సంబంధించిన సీఎంఆర్ వడ్ల కేటాయింపుల విషయంలో అప్పటి సివిల్ సప్లైస్ డీఎం తనను ఇబ్బందులకు గురిచేశారని సమన్ నాయక్ ఆరోపించారు. వడ్లు కేటాయించేందుకు రూ.లక్ష ఇవ్వాలని డిమాండ్ చేయడంతో ఏసీబీని ఆశ్రయించానని, అనంతరం ఏసీబీ అధికారులు వలపన్ని సంబంధిత అధికారిని పట్టుకున్నారని తెలిపారు.

అదేవిధంగా సివిల్ సప్లైస్ అధికారుల వేధింపులపై జూన్ 17, 2026న జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశానని, కమిషన్ స్పందించి రాష్ట్ర సివిల్ సప్లైస్ అధికారులకు నోటీసులు జారీ చేసిందని చెప్పారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే కొందరు అధికారులు, రాజకీయ నాయకులు తనను టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు.

**న్యాయం జరిగే వరకు పోరాటం**

తన రైస్‌మిల్లుకు అన్ని అనుమతులు ఉన్నప్పటికీ చిన్నచిన్న కారణాలను చూపుతూ జేసీబీలతో కూల్చివేశారని సమన్ నాయక్ ఆరోపించారు. గిరిజనుడినైన తనను వ్యక్తిగతంగా, రాజకీయంగా టార్గెట్ చేసి వేధిస్తున్నారని పేర్కొన్నారు. తనకు జరిగిన నష్టంపై సమగ్ర విచారణ జరిపి, కూల్చివేతకు సంబంధించిన రికార్డులను పరిశీలించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలోని ఇతర రైస్‌మిల్లుల్లోనూ సీఎంఆర్ బకాయిలు ఉన్నాయని, అయితే కొందరినే టార్గెట్ చేసి చర్యలు తీసుకోవడం సరికాదని అన్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. న్యాయం జరిగే వరకు న్యాయపరమైన పోరాటాన్ని కొనసాగిస్తానని సమన్ నాయక్ తెలిపారు.

## రాజకీయాలకు తావులేదు..

# గ్రామం ఏదైనా అభివృద్ధి ఒక్కటే అజెండా

- గ్రామం అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం అభివృద్ధి చెందినట్లు
- మాటలు కాదు.. పనులే సమాధానం
- కృష్ణ మండలంలోని అన్ని గ్రామాలపై మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక సమీక్ష

**కృష్ణ, అగస్టు 30(జనంసాక్షి):**

రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా మంత్రి వాకిటి శ్రీహరి అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధిపై స్థానిక నాయకులతో మంత్రి వాకిటి శ్రీహరి ఈరోజు మక్తల్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.



సమీక్షలో ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా సమయం కేటాయించిన మంత్రి శ్రీహరి.... ఆయా గ్రామాల నాయకుల నుంచి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఇప్పటికే పూర్తయిన అభివృద్ధి పనులు, కొనసాగుతున్న పనులు, ఇంకా చేపట్టాల్సిన పనులపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, రహదారులు, తాగునీరు, విద్య, పారిశుధ్యం తదితర అంశాలపై గ్రామాల వారీగా వివరాలు సేకరించారు. అత్యవసర సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ పరిష్కార మార్గాలను అన్వేషించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మాటలు కాదు.. పనులే సమాధానం చెప్తాయి. నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగం పెంచడమే లక్ష్యంగా సమీక్షలు నిర్వహిస్తున్నానని మంత్రి తెలిపారు . ప్రజలకు ఇచ్చిన హామీలను కార్యరూపంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు స్పష్టం చేశారు. రాజకీయాలకు తావులేకుండా.. గ్రామం ఏదైనా అభివృద్ధి ఒక్కటే అజెండాగా పని చేస్తున్నానన్నారు. కృష్ణ మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. గ్రామాల సమస్యలను స్థానిక నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వాటి పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామం అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం అభివృద్ధి చెందినట్లుగా భావిస్తూ గ్రామాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. ఒక్కో గ్రామానికి సమయం కేటాయించి నాయకుల సమస్యలను ఓపికగా వింటూ, ఇంకా జరగాల్సిన అభివృద్ధిపై చర్చించడం ద్వారా గ్రామస్థాయిలోని సమస్యలపై తనకు స్పష్టమైన అవగాహన కల్పించుకుంటున్నట్లు తెలియజేశారు. రాబోయే రోజుల్లో అభివృద్ధి పనులకు మరింత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.

# సెప్టెంబర్ 1 హిందూ ఉత్సవ సమితి సమావేశం

## ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు



**తాండూరు అగస్టు 30(జనంసాక్షి)** రాబోయే వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 1వ తేదిన తాండూరు హిందూ ఉత్సవ సమితి సమావేశం నిర్వహిస్తున్నట్లు సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు వెల్ల డించారు.రానున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే రాబోతున్న వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని సమావేశం ఉంటుందని పేర్కొన్నారు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం 10-30 గంటలకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి సమితి ప్రతినిధులు, హిందూ బంధువులు, సంఘాల నాయకులు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# నిరుపేద విద్యార్థికి అండగా డాక్టర్ సంపత్ కుమార్

## మానవత్వానికి నిదర్శనం



**తాండూరు అగస్టు 30(జనంసాక్షి):** ఉన్నత చదువులు చదవాలనే తపన ఉన్నా.. ఆర్థిక పరిస్థితులు అడ్డుగా నిలిచి ఆగిపోయిన ఓ నిరుపేద విద్యార్థి జీవితంలో డాక్టర్ సంపత్ కుమార్ దేవుడిలా మారారు. తాండూరు నియోజకవర్గం, యాలాల మండలం, ఎనకాపల్లి గ్రామానికి చెందిన మల్గా మనోహర్, తండ్రి వెంకటప్ప. నిరుపేద కుటుంబానికి చెందిన మనోహర్ చదువులో చురుకుగా ఉంటూ ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాడు. అయితే కుటుంబ ఆర్థిక ఇబ్బందులు అతని చదువుకు అడ్డంకిగా మారాయి. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ వైద్యులు, సామాజిక సేవకులు డాక్టర్ సంపత్ కుమార్ వెంటనే స్పందించారు. మనోహర్ పరిస్థితిని అర్థం చేసుకుని అతని ఉన్నత చదువుల కోసం ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో డాక్టర్ సంపత్ గతంలో కూడా ఎంతోమంది పేద విద్యార్థులకు తన వంతు సహాయం అందిస్తూ వస్తున్నారు. చదువుకునే పేద విద్యార్థులకు డాక్టర్ సంపత్ ఎప్పుడూ అండగా ఉంటారని స్థానికులు కొనియాడుతున్నారు. మనోహర్ ఉన్నత చదువుకు సహాయం అందించిన డాక్టర్ సంపత్ కుమార్ కు గ్రామస్తులు, విద్యార్థి కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# దుస్తులు పంపిణీ



**ముషీరాబాద్ (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలోని రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, వృద్ధులు, సంచార జీవనం సాగించే కుటుంబాలకు స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు, బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దుస్తులు, బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లు అందుకున్న వాళ్లు స్కై ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని పాల్గొన్నారు.